జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 20-8-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 431 పేజీలు: 4 వెల: రూ.7




* జాతీయ వార్తలో వరుస కథనాలకు స్పందించి విచారణకు ఆదేశం
* ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్
* బెంబేలెత్తిపోతున్న మెప్మా అధికారులు
* డ్వాక్రా సంఘంలో ఇదే చర్చ
* న్యాయం జరుగుతుందన్న ఆశాభావంలో మహిళా సంఘ సభ్యులు




## మహిళా మార్ట్‌లో అక్రమాలపై..

# కలెక్టర్ ఆగ్రహం




**శ్రీకాకుళం, ఆగస్టు 19 (వార్త):** మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళా మార్ట్‌లో అక్రమాలు, అవకతవకలు, అవినీతి, నిధుల మాయాజాలంపై 'జాతీయ వార్త' వరుస కథనాలను ప్రచురించింది. ఈ కథనాలు డ్వాక్రా సంఘ మహిళలతో పాటు మెప్మాలోనూ చర్చ నీయాంశమైంది. ఈ కథనాలు జిల్లా యంత్రాంగం కలెక్టర్ స్వప్నిల్ దిన కర్ పుండ్కర్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సీరియస్‌గా స్పందించారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం నెలకొల్పిన మార్ట్‌ను కొందరు రాజకీయ ఆశ్రయం పొందిన నేతలు, అధికారులు తమ కుంభకోణాలకు వేదికగా మార్చేశారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున రావడంతో కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. రూ.36 లక్షల నిధుల్లో 18 లక్షల ఆచూకీ లేదు. ప్రతి సభ్యురాలితో రూ.150 చొప్పున వసూలు చేసి, మొత్తం 77 ఆర్పీల దగ్గర నుంచి కోట్లలో పెట్టుబడి సమీకరణ చేసినట్లు, 'ఆరు నెలల్లో రెట్టింపు లాభం' అని మోసపూరిత హామీలు ఇచ్చి ఏడాది గడిచినా సగం మాత్రమే తిరిగి ఇచ్చారని సభ్యులంతా ఏకరువు పెట్టారు. ప్రశ్నించిన మహిళలను బెదిరించిన మెప్మా సిటీ మిషనరీ మేనేజర్ వెంకటరావు, అలాగే రాజ కీయ అండతో రెచ్చిపోయిన మహిళా సంఘ జిల్లా అధ్యక్షురాలు బలగ నాగలక్ష్మికి ఇప్పుడు దిక్కు తోచడం లేదు. ఆడిట్‌కు అడ్డుపడి, మీకు తెలియాల్సిన అవసరం లేదు.. మాకు చెప్పాల్సిన పనీ లేదు అన్న వారి ధోరణి ఇప్పుడు ఎటు వెళ్లిపోతుందో చూడాలి.

### కలెక్టర్ ఆదేశాలు..

కలెక్టర్ ఆదేశాల ప్రకారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విచారణ అధికారిగా నియమితులయ్యారు. ఈ ఉత్తర్వులు మంగళవారం విడుదలయ్యాయి. విచారణ అధికారి గత రెండేళ్ల లావాదేవీలు, ఖాతాలు, బిల్లులు, వేతన రిజిస్టర్లు స్వాధీనం చేసుకుని ఏడు రోజుల్లో నివేదిక సమర్పించాలి. ఆరోపణల్లో ఉన్న బాధ్యులపై వాంగ్మూలాలు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయడానికి చర్యలు తీసుకోవాలి. మోసపోయిన మహిళా సంఘ సభ్యుల డబ్బులు తిరిగి చెల్లించే ప్రణాళిక రిపోర్ట్ సిద్ధం చేయాలి.

### సోషల్ ఎకనామిక్ సర్వేలోనూ అక్రమాలు

మహిళా మార్ట్ వ్యవహారంతో పాటు, సోషల్ ఎకనామిక్ సర్వేలో కూడా అనుమానాస్పద లావాదేవీలు వెలుగులోకి వచ్చాయి. సర్వేలో భాగంగా ప్రతి బాధితురాలికి రూ.5,000 చెల్లిస్తామని ప్రకటించినా, వాస్తవానికి ప్రతి ఆర్.పీ.కి కేవలం రూ.2,500 మాత్రమే ఇచ్చినట్లు బయటపడింది. ఈ అంశంపై కూడా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రత్యేక విచారణ ఆదేశాలు జారీ చేశారు. 'జాతీయ వార్త' దినపత్రికలో వచ్చిన వరుస కథనాలపై కలెక్టర్ కదిలిన విషయం మహిళల్లో ఆశలు రేకెత్తిస్తోంది. విచారణ నివేదిక ఏ దిశగా వెళ్తుందో, అక్రమాలకు పాల్పడిన వారిపై నిజంగానే కఠిన చర్యలు తీసుకుంటారో లేదో అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్.




# నిరాధార ఆరోపణలు చేస్తే.. తాట తీస్తా



* సౌమ్య.. బరితెగించి మాట్లాడుతోంది * వైసీపీ అండతోనే డ్రామాలు * నాపై ఆరోపణలకు ఆధారాలు చూపాలి * వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటా * వైసీపీ బ్లూ ఫిలిం పార్టీ * నాది పసుపు రక్తం * నాపై ఎన్ని కుట్రలు పన్నినా డోంట్‌కేర్ * ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**శ్రీకాకుళం/ఆమదాలవలస, ఆగస్టు 19 (వార్త):** పొందూరు మండలం లోలుగు కేజీబీవీ ప్రిన్సిపాల్‌గా చేసిన సౌమ్య తనపై నిరాధార ఆరోపణలు చేసిందని, లైంగిక వేధింపులకు పాల్పడ్డానని చెప్పిందని, వాటికి ఆధారాలు చూపించకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటానని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మండిపడ్డారు. మంగళవారం ఆమె ఆమదాలవలస టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లా డారు. ఆమె మహిళా లోకానికే సిగ్గుచేటన్నారు. తనపై అసభ్యకర పదజాలం ఉపయోగించి మాట్లాడుతోంద న్నారు. కొందరు వైసీపీ నేతల అండంతోనే ఆమె అలా మాట్లాడుతోందని, ఇకపై మర్యాద తప్పి మాట్లాడితే నేను కూడా తప్పాల్సివుంటుందన్నారు. నా ఎదుగుదలను ఓర్వలేక ఇక్కడ ఉన్న కొంత మంది సైకో వైసీపీ నాయకులు.. ఆమెను అడ్డుపెట్టుకుని దిగజారే ఆరోప ణలు చేయిస్తున్నారన్నారు. వైసీపీ బ్లూ ఫిలిం పార్టీ అని ఎద్దేవా చేశారు. తనది పసుపు రక్తమని, తాను ఎన్నడూ తప్పు చేయనన్నారు. ఆమెకు సపోర్టు చేస్తున్న దళిత సంఘాలు ఒకసారి ఆలోచన చేయాలని కోరారు. నాపై ఎన్ని కుట్రలు చేసినా డోన్ట్‌కేర్ అన్నారు. నా కేరక్టర్‌ను కించపరిచిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటానని, ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తానని కూన రవికుమార్ హెచ్చరించారు. ఆయన వెంట ఆమదాలవలస నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు

* విదేశీ పక్షులు తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు
* పక్షులను అటవీ అధికారులకు అప్పగింత

**పలాస, ఆగస్టు 19 (వార్త):** విదేశీ పక్షులను తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లను పలాస పోలీసులు మంగళవారం జాతీయ రహదారిలో ఉన్న అమరావతి హెూటల్ వద్ద పట్టుకున్నారు. వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు కారులో ఈ పక్షులను చెన్నై కు గుట్టుచప్పుడు కాకుండా తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఆ పక్షులను అటవీ శాఖాధికారులకు అప్పగించారు. వారిపై కేసు నమోదు చేశామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డి.మురళి కృష్ణం నాయుడు తెలిపారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## నవోదయకు వినీత్ ఎంపిక



**కోటబొమ్మాళి, ఆగస్టు 19(వార్త):** కోటబొమ్మాళి మండలం అక్కయ్యవలసకు చెందిన వంజరాపు వినీత్ నవోదయ కు ఎంపికయ్యారు. 5వ తరగతి వరకు అక్కయ్యవలస ఎంపీయూపీ పాఠశాలలో చదివారు. 6వ తరగతిలోకి ప్రవేశానికి నవోదయ విద్యాలయ సంస్థ విడుదల చేసిన 2వ విడత జాబితాలో ఎంపికయ్యారు. వినీత్‌ను అక్కయ్యవలస ఎంపీయూపీ పాఠశాల హెచ్ఎం గొర్లె మహేశ్వరరావు, ఎస్ఎంసీ చైర్మన్ ఐ.సూర్యనారాయణ, వైస్ చైర్మన్ బి.మన్మథరావు, ఉపాధ్యాయులు హరిహరరావు, నాగరాజు, శ్రీదేవి అభినందించారు.

## వికలాంగులూ..రీవెరిఫికేషన్ చేసుకోండి

**-ఎమ్మెల్యే రమణమూర్తి**



**సారవకోట, ఆగస్టు 19(వార్త) :** మండలంలోని వికలాంగ పెన్షన్ల సభ్యులు ఇంతకుముందు ఎక్కువ పర్సంటేజ్ కలిగి ఉండి ప్రస్తుత తనిఖీలలో తక్కువ పర్సంటేజ్ వచ్చిన వారు వికలాంగుల పెన్షన్స్ రీ వెరిఫికేషన్ చేయించుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఎమ్మెల్యే రమణమూర్తి కార్యాలయం నుంచి విడుదలైన ఒక ప్రకటన ద్వారా సబంధిత డాక్టర్స్ సిఫార్స్ చేసిన ప్రకారం ప్రభుత్వం వాళ్ళ పెన్షన్స్ నిలుపుదల చేపట్టే ముందు, లబ్దిదారుడుకి సచివాలయం సిబ్బంది ద్వారా నోటీసు పంపిస్తూ, నిజంగా వికలాగుల అర్హత ఉంటే ఈ నెల 25 వ తేదీ లోగా రిమ్స్ ఆసుపత్రి, శ్రీకాకుళం వెళ్లి వికలాంగులఅర్హత సర్టిఫికెట్ తీసుకొని మన సారవకోట మండల ఎంపీడీవో ను కలిసి అన్ని పత్రాలు అందించవలెను. లేని యెడల అనర్హత నిరూపించబడును. కావున వికలాంగత్వం తక్కువ శాతం ఇటీవల పొందిన వారు దయచేసి ఈ అవకాసాన్ని వినియోగించుకోవాలి అని మీ గ్రామాలలో నిజం అయిన అర్హులు కి ఎటువంటి ఇబ్బంది కలిగిన ఎమ్మెల్యే రమణమూర్తి దృష్టిలో పెట్టి సహాయం పొందవలసింది గా కోరారు.

## పరిశుభ్రత పాటించండి.. టీబీ వ్యాధిని నివారించండి




**పలాస, ఆగస్టు 19(వార్త):** పరిసర ప్రాంతాలు శుభ్రత పరిశుభ్రతగా ఉంచినట్లయితే టీబీ వ్యాధిని శాశ్వతంగా నివారించుకోవచ్చు అని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి అన్నారు. ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి అధ్యక్షతన యూత్ రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ ఎల్. గణపతి రావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ టి బి (క్షయవ్యాధి) అనేది ఇప్పుడు క్రమం తప్పకుండా చికిత్స చేయించుకుంటే పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని అందువల్ల ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించి, అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు. జన్ భాగిదారి ద్వారా పరిశుభ్రతను పాటించడం టి బి నిర్మూలనలో కీలకమైన అంశమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి. వెంకటరమణ, ఫిజికల్ డైరెక్టర్ పి. మధు, లైబ్రేరియన్ బి. నరసింహులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

## సత్యసాయి రన్ అండ్ రైడ్ ఫర్ స్పిరిట్ ఆఫ్ యూనిటీకి సంఘీభావం

**రామకృష్ణాపురంలోని సత్యసాయి**

**విద్యా విహార్‌కు చేరుకున్న జ్యోతులు**



**పలాస, ఆగస్టు 19(వార్త):** పరిపూర్ణ మహా అవతార్ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్యమైన ఆశీస్సులతో అఖిల భారత శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి దివ్య సన్నిధిలో శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అయినటువంటి ఆర్ జె రత్నాకర్, హిమవాహిని రత్నాకర్, శ్రీ సత్య సాయి గ్లోబల్ క్లౌన్సిల్ చైర్మన్ చక్రవర్తి, అఖిల భారత శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ప్రెసిడెంట్ నిమిష్ పాండ్య, కమలా పాండ్య చేతుల మీదుగా ప్రారంభించబడి భారతదేశంలోని ఉన్నటువంటి 60 పట్టణాల్లో, అన్ని పల్లెల్లో, గ్రామములలో శ్రీ సత్యసాయి రన్ అండ్ రైడ్ ఫర్ స్పిరిట్ ఆఫ్ యూనిటీ అనే 5 జ్యోతులు జ్యోతి కార్యక్రమము ప్రారంభించబడినది. ఈ కార్యక్రమము 24 ఏప్రిల్ 2026 వరకు 18000 కిలోమీటర్లు ప్రయాణం చేయును. ఇందులో భాగంగా 2 జ్యోతులు వెస్ట్ బెంగాల్ కు పయనవుతూ మార్గమధ్యలో శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణపురమునకు మంగళవారం చేరుకోగా జ్యోతులకు ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ తాళాసు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వేద మంత్రోచ్చారణ, బ్రాస్ బ్యాండ్ తో పాటుగా భజన సంకీర్తనలతో స్వాగతము పలుకగా ఈ జ్యోతిలు దేశ నలుదిశలా పర్యటిస్తూ , సత్య ధర్మ శాంతి ప్రేమల తో పాటుగా ఆధ్యాత్మిక భావాలు అందరిలో పెంపొందించడమే ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశ్యం అని ట్రస్ట్ చైర్మన్ రామేశ్వరరావు వివరించారు. ఈకార్యక్రమంలో జోనల్ కన్వీనర్ బైరాగి మాస్టర్, సమితి కన్వీనర్ ఇప్పిలి తిరుమల, జోనల్ బాలవికాస్ కో ఆర్డినెటర్ అరుణ, పొట్నూరు శ్రీనివాసరావు, బెల్లాల వెంకట రమణ, శరత్‌బాబు, జగదీష్, అనుదీప్, దాలేటి, లావణ్యకృష్ణ, మౌనికా, అనిత, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## పింఛనుదారులు అధైర్యపడొద్దు



**పలాస, ఆగస్టు 19(వార్త):** రద్దయిన వికలాంగ ఫించను దారులు అధైర్య పడవొద్దు అని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. మంగళవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం వెల్ఫేర్ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ రద్దయిన వికలాంగ ఫించను దారులతో దరఖాస్తు చేయించి ఈ పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ లాగిన్ లో అప్లోడ్ అయ్యేటట్లుగా చూడవలసిందిగా ఆదేశించారు. దరఖాస్తు చేసుకున్న వికలాంగు పెన్షన్ దారులు అందరికీ తదుపరి ప్రభుత్వ ఆదేశంల ప్రకారం మరల వైద్యులతో చెకప్ చేయించి, వారికి పెన్షన్లు తిరిగి మంజూరు చేయడం జరుగుతుందని, రద్దు కాబడిన పింఛనుదారులకు చెప్పి వారిలో మనోధైర్యం నింపవలసిందిగా వెల్ఫేర్ కార్యదర్శిలకు సూచించారు. రద్దయిను పింఛనుదారులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారు మరలా సచివాలయంలో దరఖాస్తు చేసుకున్నచొ వైద్యులతో తిరిగి వైద్య పరీక్షలు చేయించి వారికి పెన్షన్ మంజూరు అయ్యేటట్లుగా ప్రభుత్వం ఆదేశంలు జారీ చేసి ఉన్నారని తెలియజేశారు. వెల్ఫేర్ కార్యదర్శులతో మాట్లాడుతూ రద్దయిని పెన్షన్ దారులకు నోటీసులు జారీ చేసి వారితో మరల కొత్తగా దరఖాస్తు చేయించు కునేటట్లుగా పెన్షన్ దారులకు సహకరించవలసిందిగా వెల్ఫేర్ కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో 16 సచివాలయం నుండి వెల్ఫేర్ కార్యదర్శులు పాల్గొన్నారు.



## కరవంజలో పొలం పిలుస్తుంది

**జలుమూరు, ఆగస్టు 19(వార్త):** కరవంజ గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి కింజరాపు రవికుమార్ పాల్గొని ప్రస్తుత తరుణంలో రైతులు వాడాల్సిన ఎరువులు, చీడ పీడల నివారణకు చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఏఈఓ సురేష్, సహాయకులు జోత్స్న పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టండి

**-పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, ఆగస్టు 19(వార్త):** వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అధికారులను ఫోన్ ద్వారా అప్రమత్తం చేశారు. మంగళవారం తమ కార్యాలయం నుంచి ఫోన్ ద్వారా ఆరా తీశారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలపై నియోజకవర్గంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అప్రమత్తమై చర్యలు చేపట్టాలని అన్నారు.


## మత్స్యకారుల సమస్యలపై చర్చించిన జడ్పీటీసీ



**పోలాకి, ఆగస్టు 19(వార్త):** పొలాకి మండలం గుప్పిడిపేటలో సముద్రతీరంలో ఉన్న ప్రజల, మత్స్యకారుల సమస్యలపై పోలాకి జడ్పీటీసీ, నరసన్నపేట నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి ధర్మాన కృష్ణచైతన్య మంగళవారం వారితో చర్చించారు. తుపాన్ కారణంగా మత్స్య కారులు ఎదుర్కొనే సమస్యలు, వేటకు వెళ్లిన వారు తిరిగి గ్రామానికి చేరుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వర్షాలకు దెబ్బ తిన్న ఇల్లు, బొట్లు వివరాలపై ఆయన ఆరా తీశారు. ఆయనతో పాటు మండల అధ్యక్షులు ముద్దాడు బైరాగినాయుడు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక అష్టలక్ష్మీ వ్రతాలు

**ఇచ్ఛాపురం, ఆగస్టు 19(వార్త):** స్థానిక స్వేచ్ఛవతి అమ్మవారి ఆలయం ఆవరణలో సామూహిక అష్ట లక్ష్మీ వ్రతాలు వైభవంగా నిర్వహించారు. శ్రావణ మంగళవారం సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. లలితా సహస్ర పారాయణం నిర్వహించారు. బహుళ ఏకాదశి సందర్భంగా మర్దన ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. చామర్తి శ్రీనివాస్ రమేష్ ఆచార్య, శ్రీనివాసుల కుమార నరసింహ మూర్తి పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# కంపోస్ట్ ఫిట్‌లో పడి బాలుడి మృతి



**సారవకోట, ఆగస్టు 19(వార్త) :** సారవకోట మండలం బద్రిలో కంపోస్ట్ ఫిట్లో మంగళవారం ఓ బాలుడు పడి మృతి చెందాడు. ఇటీవల గ్రామంలో కంపోస్ట్ ఫిట్ గ్రామస్థులు ఏర్పాటు చేసుకొగా గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు నీటితో నిండిపోయింది. గ్రామానికి చెందిన దాలి నాయుడు కుమారుడు లోకేష్(3) ప్రమాదవశాత్తు అందులో జారిపడి మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



## గణనాథుని పూజ కోసం పందిరి రాట

**పలాస, ఆగస్టు 19(వార్త):**పలాస-కాశీబుగ్గ జంట పట్టణంలో ఉన్న లక్కీ షాపింగ్ మాల్ సమీపంలో త్వరలో నిర్వహించబోయే వినాయక చవితి మహోత్సవాలు సందర్భంగా మంగళవారం పందిరి రాట కార్యక్రమం జరిగింది. వినాయక చవితి పూజ కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకం కలవకుండా ఉండేందుకు శుభప్రదంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్కీ షాపింగ్ మాల్ మేనేజర్ స్వామి, సిబంది పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి



**పలాస, ఆగస్టు 19(వార్త):** ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని కాశీబుగ్గ సబ్ డివిజనల్ అధికారి వి. వెంకట అప్పారావు అన్నారు. మంగళవారం డిజిపి ఆదేశాల మేరకు శ్రీకాకుళం ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి పర్యవేక్షణలో పలాస మండలం లక్ష్మీపురం టోల్గేట్ వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించిన మోటార్ సైకిల్ చోదకులకు కాశిబుగ్గ డిఎస్పి వి. వెంకట అప్పారావు చాక్లెట్ ఇచ్చి అభినందించారు. అనంతరం హెల్మెట్ ధరించని మోటార్ సైకిల్ చోదకులపై చలానా ద్వారా ఫైన్ విధించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి బయటపడేందుకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ఏ విధంగా ఉపయోగపడుతుందో వాహనదారులకు వివరించారు. ఆయన వెంట స్థానిక పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

## జిల్లా బిజెపి సమావేశం విజయవంతం చేయండి



**పలాస, ఆగస్టు 19(వార్త):**జిల్లా బిజెపి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం బుధవారం ఉదయం 10 గంటలకు శ్రీకాకుళం సన్ రైజ్ కళ్యాణ మండపంలో జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలాస నియోజకవర్గ బిజెపి కన్వీనర్ యోగి రామానంద్ స్వామి కోరారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి రాష్ట్ర సంఘటనా మహామంత్రి మధుకర్ నూకల, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివీఎన్ మాధవ్ లు పాల్గొంటారని తెలిపారు. ఏడు రోడ్ల కూడలి నుండి సభాస్థలి వరకు భారీ ర్యాలీ ఉంటుందని బిజెపి కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కామ్రేడ్ ఢిల్లీరావు అకాల మృతికి సంతాపం



**పలాస, ఆగస్టు 19(వార్త):** కామ్రేడ్ బత్తిని ఢిల్లీరావు అకాల మృతి దిగ్భ్రాంతి కలిగించిందని బొడ్డపాడు యువ జన సంఘం మాజీ అధ్యక్షుడు కిక్కర ఢిల్లీ రావు( కేడీఆర్) ఆవేదన వ్యక్తం చేశారు. బొడ్డపాడుకు చెందిన ఆయన విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ జనరల్ సెక్రటరీగా విధులు నిర్వహించారన్నారు. పెద గంట్యాడ సీఐటీయూ జనరల్ సెక్రటరీగా, గాజువాక సీపీఎం నాయకుడిగా శేష జీవితం కమ్యూనిస్ట్ పార్టీకే అంకితం చేశారన్నారు . ప్రతి క్షణం పేదల పక్షాన నిలబడి, కార్మికుల సరసన పోరాటాలు చేసి సీపీఎం బలోపేతానికి తన వంతు అహర్నిశలు కృషి చేసిన కామ్రేడ్ బత్తిని ఢిల్లీరావు అకస్మిక మరణం బాధాకరమని ఆయన సంతాపం వ్యక్తం చేశారు.

## అసత్య ఆరోపణలు చెస్తే సహించం

**నరసన్నపేట, ఆగస్టు 19(వార్త):** ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవి కుమార్‌పై నిరాధార అసత్య ఆరోపణలను రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు ఖండించారు. మంగళవారం ఆయన నరసన్నపేటలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. రవికి తన సంఘీభావం ప్రకటించారు.



# ఎమ్మార్సీ నిధులు గోల్‌మాల్?

**-ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితిలో ఉపాధ్యాయులు**

**-ఇరుకు గదిలోనే విద్యాశాఖ కార్యకలాపాలు**

**(ఎల్ఎన్ పేట)**



ఎల్ఎన్ పేట మండలం చివరిగా ఏర్పడిన మండలం కావడంతో ఇంతవరకూ మండల విద్యాశాఖ కార్యాలయానికి సొంత భవనం మంజూరు కాలేదు. ఇప్పటికీ లక్ష్మీనర్సుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఒక చిన్న గదిలోనే మండల విద్యా శాఖ కార్యకలాపాలు జరుగుతున్నాయి. సొంత భవనం ఏమీ లేదు అలాగని మండల పరిషత్ కార్యాలయానికి అద్దె చెల్లించే పని కూడా లేదు. మరి అలాంటప్పుడు ప్రతి ఏటా ఎంఆర్సీ కార్యాలయంకు వస్తున్న నిధులు ఎటు వెళ్తున్నాయి అనేది అర్థం కావడం లేదు. మొత్తం గ్రాంట్ లో కొంత నిర్వహణ గ్రాంటు, కొంత టిఎల్ఎం గ్రాంట్ ఉంటుంది నిర్వహణ గ్రాంట్ మండల పరిషత్ కార్యాలయంలో ఉండటం వలన నిర్వహణ గ్రాంట్ ను మండల పరిషత్ కార్యాలయానికి ఖర్చు చేసే అవసరం ఉండదు. అలాగని అద్దె చెల్లించే పని కూడా ఉండదు మరి లక్ష్మీనర్సుపేట ఎమ్మార్సీ కి వస్తున్నటువంటి గ్రాంటు నిధులు ఏమౌతున్నాయి? సొంత భవనమే లేని కార్యాలయం నిధులు ఎలా ఖర్చు చేస్తున్నారు. నిర్వహణ లేని కార్యాలయ నిధులు ఖర్చు ఏమిటి విడ్డూరం కాకపోతే మరి ఈ నిధులు ఎక్కడికి వెళ్తున్నాయి. ఈ నిధులను ఆడిట్ చేసే సమగ్ర శిక్ష కార్యాలయ ఆడిట్ విభాగాన్ని ఇక్కడ విద్యాశాఖ అధికారులు ఎలా మేనేజ్ చేయగలుగుతున్నారో లక్ష్మీనర్సుపేట మండల విద్యాశాఖ అధికారులకే తెలియాలి. అసలు ఎంత గ్రాంటు వచ్చిందో ఎలా ఖర్చు చేస్తున్నది ఎప్పుడూ కూడా ఆఫీసులో చర్చించడం గాని కొంతవరకూ బాధ్యతగా మండలంలో పనిచేసే ప్రధానోపాధ్యాయులతో చర్చించడం గాని జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వం కలిగిన ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన దాఖలాలు గాని మండలంలో లేవు అని ఉపాధ్యాయులు చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ప్రతి సంవత్సరం టీఎల్ఎం గ్రాంట్ కింద కొంత నిధులు వస్తున్నప్పటికీ అలాగని ఒక్క పాఠశాలకు కూడా ఒక చార్ట్ అయినా ఇచ్చిన దాఖలాలు అయితే మండలంలో లేవని మండలంలో ఉపాధ్యాయులు బాహటంగానే విమర్శిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఈ విమర్శలు ఆ నోటా ఈ నోటా వినిపిస్తూనే ఉన్నాయి. వారం రోజుల క్రితం మండలానికి చెందిన ఒక విద్యావేత్త గత కొన్ని సంవత్సరాలుగా మండల విద్యాశాఖ కార్యాలయానికి వచ్చిన గ్రాంటు వివరాలు, ఖర్చులు వివరాలు వాటి రసీదులు ఇవ్వమని సమాచార హక్కు చట్టం ద్వారా అడిగినట్లు తెలుస్తోంది. ఆ దరఖాస్తుకు మండల విద్యాశాఖ అధికారులు సమాధానం ఎలా చెప్పాలో ఏమి చెప్పాలో తెలియక సతమతమవుతున్నట్టు మండలంలో ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు.

# పదిలంగా దాచుకున్న చిత్రమే ఫొటోగ్రఫీ



**పలాస, ఆగస్టు 19(వార్త):** పదిలముగాచుకున్న చిత్రమేఫోటోగ్రఫీ అని, ఫోటోగ్రఫీ వృత్తిలో వెలుగునీడల బాటసారి ఫోటోగ్రాఫర్ అని పలాస కాశీబుగ్గ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ సంఘం గౌరవధ్యక్షులు, అధ్యక్షులు ఎన్ నారాయణ రావు, కె వెంకటరమణలు అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అంతరించిపోతున్న ఫోటోగ్రఫీ వృత్తిని కాపాడుకునేందుకు నేటి సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ వృత్తిని నేర్చుకుని ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఫోటోగ్రఫీ వృత్తిలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని వాటన్నిటిని అధిగమించుకొని వెళ్ళినప్పుడే వ్యాపారాలు చేయగలమని అన్నారు. పెళ్లికి వెళ్తే కార్యక్రమం అయిపోయిన వెంటనే అందరూ వెళ్లిపోయిన సరే ఒక ఫోటోగ్రాఫర్ మాత్రం చివరి వరకు ఉండి తన యొక్క వస్తువులను భద్రపరుచుకొని వెళ్లేంతవరకు ప్రాణభయంతో ఉండాలని ఇటువంటి కష్టాలు ప్రోగ్రాములకు ఎన్నో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి నవాజ్, గోపి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పించనుదారులు ధ్రువపత్రాలు సమర్పించాలి

**-పార్వతీపురం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



**వీరఘట్టం, ఆగస్టు 19(వార్త) :** అనర్హుల నోటీసు అందుకున్న దివ్యాంగుల పింఛనుదారులు ధ్రువపత్రాలు సమర్పించాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పింఛనుదారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) లేదా మునిసిపల్ కమిషనర్ లను సంప్రదించి, తమ అర్జీతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పెన్షన్ రద్దు /పెన్షన్ మార్పు నోటీసు, సదరం సర్టిఫికెట్ (పాతది), సదరం సర్టిఫికేట్ (కొత్తది),పింఛనుదారుకు సంబంధించిన ఏవైనా హాస్పిటల్ లో చికిత్స పొందిన/పొందుతున్న డాక్యుమెంట్స్ ఉంటే వాటిని సమర్పించాలని కలెక్టర్ చెప్పారు. సంబంధిత అధికారులు అర్జీని పెన్షన్ పోర్టల్లో అప్లోడ్ చేసి, తదుపరి కార్యాచరణ చర్యలు చేపడతారని ఆయన చెప్పారు. అప్పీల్ చేసుకున్న వారికి ఎంపీడీఓ / మునిసిపల్ కమిషనర్ వారి లాగిన్ నుంచి మరల రీ అసెస్మెంట్‌కు నోటీసును జారీ చేస్తారని ఆయన తెలిపారు. షెడ్యూల్ ప్రకారం, ఆసుపత్రికి హాజరుకావలసి ఉంటుందని, ఎక్కడ, ఎప్పుడు అనే వివరాలను నోటీసు ద్వారా తెలియజేస్తారని ఆయన పేర్కొన్నారు. వివరాలకు గ్రామ, వార్డ్ సచివాలయ సిబ్బందిని సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు

# ఎమ్మెల్యే దగ్గుపాటి బహిరంగ క్షమాపణ చెప్పాలి



**జూనియర్ ఎన్‌టీఆర్ అభిమాన సంఘం డిమాండ్**

**పలాస, ఆగస్టు 19(వార్త):** అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ జూనియర్ ఎన్ టీ ఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ జూనియర్ ఎన్ టీ ఆర్ అభిమాన సంఘం నాయకుడు టీ శంకర్ డిమాండ్ చేశారు.ప్రజలు మిమ్మల్ని ఎన్నుకొని ఎదురు చూస్తుంది మీరు ఏదో మంచి చేస్తారని, అంతే కానీ సంబంధం లేని విషయాలలో దూరి జూనియర్ ఎన్టీఆర్ పై నోటికి వచ్చిన మాటలు అంటే అభిమానులు చూస్తూ ఊరుకోరని మంగళవారం హెచ్చరించారు. మళ్లీ ఎన్నికలు వస్తాయి. అభిమానులు సమాధానం చెప్తారు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ నోటి దురుసు తగ్గించుకొని బహిరంగ క్షమాపణచెప్పాలి సీఎం చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే పై తగిన చర్యలు తీసుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## బీజేపీ ఏపీ అధ్యక్షుడు నేడు జిల్లా పర్యటన




**శ్రీకాకుళం, ఆగస్టు 19(వార్త):** బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పోకల వంశీ నాగేంద్ర మాధవ్ బుధవారం శ్రీకాకుళంలో పర్యటించనున్నారు. ఉదయం పదిగంటలకు ఏడు రోడ్ల కూడలి నుంచి ప్రారంభం కానున్న ర్యాలీలో పాల్గొంటారు. అనంతరం సన్ రైజ్ హెూటల్ సభా వేదిక వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆ తర్వాత కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశంలో, మధ్యాహ్నం మూడున్నర గంటలకు మీడియాతో సమావేశం, గుజరాతీపేట వద్ద క్రిస్టల్ ప్యాలెస్‌లో మేధావులతో జరిగే సమావేశంలో పాల్గొంటారు.

### కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులు
## నేడు హాజరుకావాలి
* జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి



**శ్రీకాకుళం, ఆగస్టు 19 (వార్త):** గత డిసెంబర్, జనవరి నెలలో శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల పోలీసు పరేడ్ గ్రౌండులో జరిగిన కానిస్టేబుళ్ల ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరై, సివిల్, ఎపిఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన పురుష,మహిళా అభ్యర్థులు బుధవారం తండేవలసలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం వద్ద ఉదయం 9గంటలకు హాజరుకావాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. అభ్యర్థులు సెలక్షన్ ప్రక్రియలో అప్పుడు అప్లికేషనుతో జతపర్చిన ధృవకరణ పత్రాలు అన్నియు ఒరిజినల్ సర్టిఫికేట్స్‌ను తీసుకురావాలన్నారు. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు గెజిటెడ్ అధికారితో అటెస్టేషను చేయించిన మూడు సెట్ల జెరాక్స్ కాపీలు, ఇటీవల తీయించిన మూడు పాస్పోర్టు సైజ్ కలర్ ఫోటోలు తో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. హాజరైన అభ్యర్థి అటెస్టేషను ఫారంలో పూర్తి వివరాలు పొందుపరిచిన తర్వాత గెజిటెడ్ అధికారితో ధృవీకరణ చేయంచడం తప్పనిసరని చెప్పారు.



## అంతర్ రాష్ట్ర శిక్షణకు ఎంపిక

**శ్రీకాకుళం, ఆగస్టు 19 (వార్త):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీకాకుళం జిల్లా యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు కురుక్షేత్ర జిల్లా, హర్యానా రాష్ట్రంలో జరగబోయే అంతర్ రాష్ట్ర యూత్ రెడ్ క్రాస్ ట్రైనింగ్ క్యాంపునకు ఎంపికయ్యారని చైర్మన్ పి.జగన్మోహనరరావు తెలిపారు. ఉత్తరాంధ్ర నుండి చిరంజీవులు ఎ.నరేష్, బి.శరత్ కుమార్‌లు శిక్షణ పొందుతారన్నారు. ఈ ట్రైనింగ్ క్యాంపులో బేసిక్ ఫస్ట్ ఎయిడ్, ఇన్వర్మెంట్ ప్రొటెక్షన్ స్వచ్ఛ భారత్ అభియాన్, మానవత విలువలు, హక్కులు, డిజాస్టర్ మేనేజ్మెంట్, వాలంటరీ బ్లడ్ డొనేషన్, ఐ డొనేషన్, ఆర్గాన్ ట్రాన్స్ప్లేషన్, జరగబోయే క్విజ్ కాంపిటీషన్, వ్యాసరచన పోటీల్లో శిక్షణ పొందుతారని చెప్పారు. వీరిని గొలివి రమణ, డాక్టర్ శ్రీరాములు, ఎన్ వి.వేణుగోపాల్ అభినందించారు.

## బకాయి వేతనాలు చెల్లించాలని నిరసన




**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 19 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రిమ్స్ సెక్యూరిటీ కార్మికుల 2నెలల బకాయి వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు బి.మురళి,సీఐటీయూ టౌన్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రిమ్స్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం కార్మికులు ఖాళీ కంచాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తికేయ సెక్యూరిటి ఏజెన్సీ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కార్మికుల సమస్యల పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఆసుపత్రిలో 15 ఏళ్ళుగా సెక్యూరిటీ గార్డులుగా సేవలందిస్తున్న వారికి సకాలంలో వేతనాలు చెల్లించడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పాత కాంట్రాక్టర్ ఏప్రిల్, మే ఏరియర్స్ చెల్లించలేదని, కొత్త కాంట్రాక్టర్ బాధ్యతలు తీసుకుని రెండు నెలలు పూర్తయినా జూన్ జూలై జీతాలు చెల్లించకపోవడంతో కార్మిక కుటుంబాలు ఆకలి మంటలతో అలమటిస్తున్నాయన్నారు. రిమ్స్ అధికారులు సెక్యూరిటీ సిబ్బందితో పని చేయించుకోవడానికి బాధ్యత తీసుకుంటున్నారు గానీ కార్మికుల వేతనాలకు బాధ్యత తీసుకోకపోవడం సమంజసమా అని ప్రశ్నించారు. ఒక వైపు ధరలు ఆకాశాన్నంటుతుంటే అతి తక్కువ వేతనాలతో సెక్యూరిటీ సిబ్బంది కుటుంబాలను నెట్టుకురావడం భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకొని కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం రిమ్స్ సూపరింటెండెంట్ సి.అమూల్యకు యూనియన్ ప్రతినిధులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ యూనియన్ నాయకులు టి.రామారావు, ఎం.సూర్యనారాయణ, కె.రవి, సంతోషి, సావిత్రి, కృష్ణవేణి, ఎ.సూర్యనారాయణ, బి.అప్పన్న, రాజేంద్ర, జి.అప్పన్న, పి.సతీష్, జి.లక్ష్మణరావు, హైమారావు, రవి, సంతు, రాజేశ్వరి, బండారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై పిల్లలకు అవగాహన అవసరం



**శ్రీకాకుళం, ఆగస్టు 19 (వార్త):** చట్టాలపై పిల్లలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు తెలిపారు. పొన్నాడ కేజీబీవీను మంగళవారం సందర్శించారు. న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలపై లైంగిక వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయని అలాంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు తెలుసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు.

## అభ్యంతరాలను 22లోగా తెలియజేయాలి

**శ్రీకాకుళం, ఆగస్టు 19 (వార్త):** అభ్యంతరాలను ఈనెల 22వ తేదీలోగా తెలియజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలాస రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఈ-డివిజనల్ మేనేజరు, పోస్ట్ నకు జిల్లా సెలక్షన్ కమిటి నియామక నోటిఫికేషన్ కు సంబంధించి ఆగస్టు 10వ తేదీన వ్రాత పరీక్ష నిర్వహించారు. దీనికి సంబంధించి ఫలితాలు, అనుభవంనకు మార్కులతో కూడిన ప్రొవిజనల్ జాబితాను జిల్లా వెబ్ సైట్ srikakulam.ap.gov.in ఆగస్టు 20వ తేదీన ఉదయం 10 గంటలకు ఉంచబడునని ఆ ప్రకటనలో వివరించారు. ప్రొవిజనల్ జాబితాలో అనుభవంనకు మార్కులపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఈనెల 22వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా శ్రీకాకుళం జిల్లా రెవిన్యూ అధికారికి నేరుగా అందజేయవలసినదిగా తెలిపారు. అభ్యర్థులు వివరాలకు జిల్లా వెబ్ సైట్ ను సందర్శించుకోవాలన్నారు.

## క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఇంటి వద్దకే మట్టి విగ్రహం

**శ్రీకాకుళం, ఆగస్టు19 (వార్త):** గణేశ్ చతుర్థి వేడుకలు పర్యావరణహితంగా జరగాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపు నిచ్చా రు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆయన పర్యావరణహిత గణేశ్ చతుర్థి పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. మట్టి వినాయక విగ్రహాలను వాడటం ద్వారా నదీ జలాలు కలుషితం కాకుండా కాపాడవచ్చని, భక్తి-ప్రకృతి రెండింటినీ కాపాడే బాధ్యత మనందరిదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి - శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాల యం ఆధ్వర్యంలో ఈ పోస్టర్ విడుదల చేశారు. పర్యా వరణ ఇంజనీర్ బి. కరుణశ్రీ మాట్లాడుతూ పోస్టర్‌లో ఇచ్చిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఇంటి వద్దకే మట్టి విగ్రహాలు డెలివరీ అవుతాయన్నారు. ఈ నెల 26న సూర్యమహల్ జంక్షన్ వద్ద ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తామన్నారు.




## వర్ష నష్టాలపై నివేదిక ఇవ్వండి

* పీ4లో ఏపీలోనే శ్రీకాకుళం ఫస్ట్
* జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
* జిల్లా అధికారులతో సమీక్ష




**శ్రీకాకుళం, ఆగస్టు19 (వార్త):** జిల్లాలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వర్ష నష్టాల అంచనా వెంటనే పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ప్రజారోగ్యం దృష్ట్యా ప్రతి శు క్రవారం డ్రై డే పాటించాలని, దోమల నివారణ కోసం గంబోసియా చేపలు వదలాలని, నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి క్లోరిన్ టాబ్లెట్లు ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయాన్ని ఈనెల 23వ తేదీలోగా శుభ్రం చేసుకోవాలని స్పష్టం చేశారు. పీ4 పథకం అమలులో శ్రీకాకుళం జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో నిలిచిందని కలెక్టర్ గర్వంగా తెలిపారు. గుర్తించిన 64,166 బంగారు కుటుంబాలలో 61,552 కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా 104 శాతం లక్ష్యం చేరుకున్నాం అని వెల్లడించారు. దీంతో 1,55,804 లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారని వివరించారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద బుష్ క్లియరెన్స్, తోటల పెంపకం పనులు వేగంగా సాగుతున్నాయని, వందల కిలోమీటర్ల రహదారులు శుభ్రం చేయ డం, వేలాది మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ప్రజా ఫిర్యా దుల పరిష్కారంలో కూడా జిల్లా మంచి పురోగతి సాధించిందని కలెక్టర్ చెప్పారు. 65,569 ఫిర్యాదులలో 64,074 పరిష్కరించి, కేవలం 1,365 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి అని వెల్లడించారు. వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజాభిప్రాయ సర్వేలో విద్యుత్, ఇసుక స్టాక్ పాయింట్, ఎక్సైజ్ శాఖలపై సానుకూల స్పందన వచ్చిందని తెలిపారు. అన్ని శాఖలు శాతం లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆధార్ సీడింగ్ పై ఒక్క ఫిర్యాదు కూడా రాకూడదని సూచించారు. అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు బి. పద్మావతి, జయదేవి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546